Regd. No.
H. NL. 18
సంపుటి: 55
సంచిక: 34

# జమీన్‌రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి

24-8-84
శుక్రవారం
12 పేజీలు
75 పైసలు.



ఉపరాష్ట్రపతిగా ఎన్నికైన ఆర్. వెంకట్రామన్
(ప్రత్యేక వ్యాసం 10 వ పేజీలో)

## నాదెండ్ల నిలబడగలడా ? రాష్ట్రపతిపాలనే శరణ్యమా?

గవర్నర్ నిర్ణయించిన గడువులోగా కొత్త ముఖ్యమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు తన మెజారిటీ నిరూపించుకోలేని పక్షంలో రాష్ట్రంలో కేంద్రం రాష్ట్రపతి పాలనను విధించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని రాజకీయవర్గాలు అభిప్రాయపడుతున్నారు.

రాష్ట్రంలో శరవేగంతో వస్తున్న రాజకీయ మార్పులకారణంగా తెలుగుదేశం శాసనసభ్యులు అయారాం గయారాంలుగా వ్యవహరిస్తున్నారు. నాదెండ్ల క్యాంపు ఎన్.టి.ఆర్. క్యాంపు మధ్య వారు గంతులు వేస్తుండడంతో ఎవరి బలం ఎంతో ఊహించడం కష్టమవుతున్నది. దానికితోడు కాంగ్రెసేతర ప్రతిపక్షాలు, తెలుగుదేశం అనుకూలపత్రికలు రాస్తున్న రెచ్చగొట్టేరాతలు ఒకవైపు కాగా మరొకవైపు రాష్ట్రవ్యాప్తంగా ప్రజల్లో ఆగ్రహావేశాలు ప్రజ్వరిల్లుతున్నందువల్ల నాదెండ్లవర్గంలోని శాసనసభ్యులు నిజంగానే బెదిరిపోతున్నారు. ప్రజల మద్దతుతో ఎన్.టి.ఆర్ ఆయన అనుచరులు పరిస్థితిని తమకనుకూలంగా మార్చుకుంటున్నందువల్ల, పరిస్థితిని

**హైదరాబాదు లేఖ**

ఎదుర్కోవడానికి నాదెండ్ల ఏమిచేస్తారు అని అందరూ ఎదురుచూస్తున్నారు.

అయితే ఎన్.టి. రామారావును సమర్థిస్తున్నవారంతా హృదయపూర్వకంగా ఆయనకు మద్దతునిస్తూ రామకృష్ణ స్టూడియోలో స్వచ్ఛందంగా ఉన్నారని ఎవరైనా చెబితే నమ్మటం కష్టం. ఆ శాసనసభ్యులు హృదయపూర్వకంగా సమర్థిస్తూఉంటే, వారిని ఆ స్టూడియోకు మార్చడం ఎందుకని అనేకులు ప్రశ్నిస్తున్నారు. విశ్వసనీయవర్గాల కథనం ప్రకారం ఎన్.టి.ఆర్ స్వేచ్ఛగా సభ్యులను విడిచిపెడితే నాదెండ్లవర్గాన్ని బలపరిచేందుకు కనీసం మూడుపదుల సంఖ్యలో శాసనసభ్యులు వస్తారని తెలుస్తున్నది. అయితే పోలీసులు వెళ్ళినప్పటికి శాసనసభ్యులు ఎందుకు ఫిర్యాదు చేయలేకనే ప్రశ్న వినిపిస్తున్నది. కాని ఎన్.టి.ఆర్., బి.జె.పి. నాయకుడు వెంకయ్యనాయుడు, జనతా నాయకుడు ఎస్. జయపాల్ రెడ్డి 24గంటలూ రామకృష్ణ స్టూడియోలో ఉంటున్నందువల్ల ఎం.ఎల్.ఎ.లకు ధైర్యం చాలడంలేదని, కనీసం భార్యాపిల్లలను చూడడానికైన వారిని

—కొనవ 12 వ పేజీలో

## రామాయణమా? భాస్కరాయణమా?

నెల్లూరు శాసనసభ్యులది రామాయణమా? భాస్కరాయణమా? అంటే వీరు రామారావు వర్గీయులా? భాస్కరరావు వర్గీయులా? ఈ క్షణంలో ఒక్కటి విషయంమాత్రం ఖచ్చితంగా చెప్పవచ్చు: ఆనము గట్టిగా భాస్కరరావు వర్గంలో నిలబడిపోయారు, అల్లాగే నలుగురు చలించకుండా రామారావుతోనే వుండిపోయారు. ఇక మిగిలిన ఐదుమందిదే ప్రశ్నార్థకం.

ఈనాటి పరిస్థితి ఇది; శాసనసభలో బలాబలాల సమస్య వచ్చినప్పుడుకూడా ఇదేపరిస్థితి వుంటుందా? ఎటూ చెప్పలేకున్నాము, ఎందువల్లనంటే రామదాసులైన ఈ ఐదుగురు అసలు భాస్కరరావు క్యాంపుకు ఎందుకు పోయినట్లు? రామారావుపట్ల వ్యతిరేకతతోకాదా? ఇద్దరు మాత్రం వ్యతిరేకతతోనే పోయారనుకోవాలి; మంత్రిత్వాలకోసమని మనం ఎందుకనాలి? అందులో ఒకరు రామారావు అధికారంలో కొనసాగితే రాష్ట్రం అధోగతి పాలవుతుందనే ఉద్దేశ్యంతో తాను భాస్కరరావు వర్గంలోకి పోయినట్లు చెబుతున్నారట, ఆయన్ను [illegible] చెరొకచెయ్యి పట్టుకొని రామారావువద్దకు లాక్కుపోయివుండవచ్చు; కాని ఆయన అంతరాత్మ ఏమి ఆదేశిస్తున్నదో ఎవరికి తెలుసు? ఎన్. పి. రెడ్డిగారి సంగతి సరేసరి; దేనికైనా సమర్థుడు; ఆయారాం గయారాం అనిపించుకోగలడు; తలెత్తుకొని తిరగాగలడు; ఆయనసంగతి మళ్ళీ పరిశీలిద్దాం.

ప్రకాశం- సుస్తానయ్య- ఆదినారాయణ రెడ్డిగారల సంగతి? ఈ ముగ్గురిని హైదరాబాదుకు తీసుకపోయిన జి.ప. చైర్మెన్ డాక్టర్ బాలచెన్నయ్యగారి కథనం ప్రకారం, పాపిరెడ్డిగారి ఆదేశంమేరకు వీరిని తాను హైదరాబాదుకు తీసుకపోయాడట; చంద్రశేఖరరెడ్డిగారు స్వాగతించి భాస్కరరావు దగ్గరకు చేరవేశారట; ఇదేమిటి అని వారు సంభ్రమాశ్చర్యాలకు లోనయ్యారట; తర్వాత సరోవర్ హోటల్లో ఉపాహారం చేసింది, వారిని పాపిరెడ్డిగారికి అప్పగించి బాధ్యతనుండి విముక్తుడైనాడట, ఇదీ బాలచెన్నయ్యగారి కథనం. అంటే తాను, తనతోటి వచ్చిన ఆ ముగ్గురు ఎం. ఎల్. ఎ. లు అమాయకులమని మనల్ని నమ్మమంటున్నాడన్నమాట. మాకు తెలిసినంతవరకు ఇదికాదు అసలుకథ; వేరే వుంది. తెలియక, అమాయకంగా పోవడంకాదు; తెలిసేపోయారు; కథ అడ్డంతిరిగేవరికి వత్తుకున్నారు. వివరాలెందుకుకాని వాస్తవం ఇదీ: రామారావు వర్గంలోని ఒక ముఖ్యుడు ఒకరితో చెబుతున్నాడట. రామారావును దెబ్బతీయాలంటే ఇంతకు మించిన తరుణం లేదన్నాడట ఆ వర్గం నలుగురు ఎం. ఎల్. ఎ. ల మార్పును ఈ దృష్టినుండి కూడా చూడవలసి వుంటుంది.

ఇదిట్లావుంటే పోగి సుస్తానయ్య తమను బాలచెన్నయ్య మోసంచేశారంటు

—కొనవ 7 వ పేజీలో

### నెల్లూరీయుల వైఖరి చివరకు ఎట్లా వుంటుంది ?

ఈ పదిమందిలో ముగ్గురు జిల్లా నుండి అటుదాటారు; స్టూడియో శిబిరవాసులయ్యారు, ఒకాయన హాస్పిటల్ పడకమీదనుండి నెల్లూరు పత్రికా విలేఖరులందరికి ఫోన్ చేసి చెప్పాడట, తాను అన్నకు విధేయుడ్నని. మరొకరు రామారావు వర్గానికి మారతన్నారుకాని, బహిరంగ ప్రకటన ఏదీ ఇచ్చినట్లులేదు, ఏమైతే నేమి ఈ ఇద్దరూ ఏ శిబిరానికీ పోలేదు, ఢిల్లీప్రదర్శనంలో పాల్గొనలేదు. వీరిద్దరూ రామారావు వర్గీయులనుకుంటే జిల్లాలోని పదిమంది తెలుగుదేశం ఎం. ఎల్. ఎ. లలో తొమ్మిదిమంది రామారావుకు ఒక్కరు భాస్కరరావుకు అంకితమైనారనుకోవాలి.



## భాస్కరరావు బోణీలు

ఎంటారా, తాడిపోతారా అన్నారు అఖండవంతి గారి, ముఖ్యమంత్రిగా అధికారం చేతిక్కించుకున్న మరు నిమిషంనుంచి నాదెండ్ల భాస్కరరావు 'అన్న' హయాంలో చేసిన నిర్ణయాలను తిరగ తిప్పుతున్నారు కోరిన వరాలే కాదు. కోరని వరాలు కూడా ఇచ్చేస్తున్నారు.

వచ్చీ రాగానే 'తమ్ముడూ' మాత్రానికి ఇంటికి పొగబెట్టారు. ప్రభుత్వోద్యోగుల రిటైర్మెంట్ వయస్సును 58కి పెంచుతూ ఉత్తర్వులు చేసేశారు. మాజీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు పెన్షన్ ఇచ్చేస్తున్నామన్నారు, రాయలసీమ ప్రాంతానికి ఎక్కువగా లాభించేవిధంగా 'తెలుగుగంగ'ను మార్చేస్తున్నామన్నారు.

ఆ ఉద్రిక్త ఆత్మగౌరవమంటూ అన్నగారు మద్రాసు నుంచి ప్రత్యేకంగా నిర్మింపచేసిన అరవ రాజకీయ సలహాదారు దేవనారాయణ 'రోయ్యబట్టాకంటే' అంటూ పొగబెట్టి, వారికి సలహాదారులనే రద్దుచేశారు. వరంగల్లు, ఇంటర్ ఎడిషన్ తప్పిన విద్యార్థులకు మూసేసిన కాపరు పూర్తిగా చేయించేశారు, హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీలను రు 225 నుంచి రు 275 కు పెంచేశారు. శ్రీమంతీశ్వరి దేవస్థానం నిధుల ప్రభుత్వ ఖజానాలోనే డిపాజిట్ చేయాలన్న 'అన్న' నిబంధనను రద్దుచేశారు. నిరిమాధినేతల స్లాబ్ పద్ధతి కూడా అ చేత్తోనే రద్దు చేశారు.

మొత్తమ్మీద కొత్త ముఖ్యమంత్రి మహోత్సాహంగా ఉన్నారు. బోణీలన్నీ బాగానే వున్నాయి. ఎన్నాళ్ళు సాగుతుందోగాని!

ఈ నిరాడంబరత మనం నేర్చుకొంటే..!

# అమెరికా అధ్యక్షుని కుమార్తె పెళ్ళికి అతిథులు 130 మంది అట!

అమెరికా అధ్యక్షుని శ్రీ రీగన్ కుమార్తె పాట్ డేవిస్, యోగా శిక్షకుడు పాల్ గ్రిల్లే వివాహం లాస్ ఏంజిల్స్ లోని ఒక హోటల్‌లో 14 తేది జరిగితే, ఆ వివాహానికి వచ్చిన వసంతం 17మిమి షాంపు; హాజరైన అతిథుల మొత్తం 130మంది అట!

ఈ వార్త చదివిన తర్వాత మన పెళ్ళిళ్ళ ఆడంబరాలు, ఓటర్ల జాబితాను బట్టి హోరాహోరీగా పంపబడే ఆహ్వానాలు గుర్తుకువచ్చి ఆశ్చర్యం కలిగింది. ఇది వరకటి అమెరికా అధ్యక్షులందరూ తమ పిల్లలవివాహాలు ప్రెసిడెంటు అధికారనివాసమైన వైట్‌హౌస్‌లో ఆడంబరంగా జరిపారు. రీగన్ అనుకుంటే పాట్ డేవిస్ పెళ్లి వైట్‌హౌస్‌లోనే చేసివుండేవారు; కాని అమ్మాయి ఒప్పుకోలేదు. తనజన్మస్థలము, తన స్నేహితులు సహపాఠులు వుండే లాస్ఏంజిల్స్‌లోనే పెండ్లిగా జరగాలని పట్టుబట్టిందట; అందువల్ల రీగన్ దంపతులు వాషింగ్టన్‌నుండి లాస్ ఏంజిల్స్‌కు వెళ్ళి వధూవరులను ఆశీర్వదించవలసివచ్చింది.

మనమైతే పెళ్ళికిఎంతమందివచ్చింది లెక్కలో ఆ రమాగా ఎంతెంతమంది వచ్చారంటే, ఎన్ని కార్లు వచ్చింది చెప్పుకొంటాం. చుట్టూవుండే వాళ్ళకు చెప్పుకొని, మనగొప్పకు మనమే మురిసి పోతుంటాం, ఆడంబరం అనాగరికపద్ధతి; నిరాడంబరతే నవీనం; దాన్నే మనం తక్కువ నాగరికంగా భావించకపోతే మనం బాగుంటుంది.



ఆనం భక్తవత్సలరెడ్డి కుమార్తె డాక్టర్ తనూజ డాక్టర్ రాజశేఖరరెడ్డి-వివాహం1 తేది నెల్లూరులో జరిగింది

○ ○ ○

ఇక లాస్ ఏంజిల్స్‌వంటి నెల్లూరుకు వస్తే శ్రావణమాసం పెళ్ళిళ్ళనెలగా సార్థకమైందా అనిపిస్తుంది. 1, 2, 3 తేదీల వివాహం గతిలేమ 10 తేది వరకు లో ఇద్దాము. అవే ఎక్కువను కుంటే అంతకుమించి 10, 12, 16 తేదీల ముహూర్తాలు. ఆ కళ్యాణాలను చూదండి.

### విద్యుత్ వివాహం

నెల్లూరు విద్యుచ్ఛక్తికాంతి మూపరం చెందిన ఇంజనీరు, మృదుస్వభావి శ్రీ బి. బలరామరెడ్డి కుమారుడు, బెంగుళూరు బి. హెచ్. ఇ. ఎల్. ఇంజనీరు రమేష్‌కుమార్; ప్రొఫెసర్ అభినవుగా రిటైర్ అయి హైదరాబాదులో స్థిరపడిన వేగుంటపాడువాసి శ్రీ చెట్టి రామరెడ్డి కుమార్తె ఉస్మానియా యూనివర్శిటీ గోల్డుమెడలిస్టు అయిన ఎం. ఏ. పట్టభద్రురాలు పద్మజ వివాహం 10 తేది హైదరాబాదులో లేక్ హైదరాబాద్ లో జరిగింది.

ఈ పెళ్ళిదెబ్బేమో నెల్లూరుకో విద్యుత్‌కాంతి మూడురోజులు అమ్మింది! అంటే బలరామరెడ్డి సర్వప్రియత్వం అధికార్లందరినీ పెళ్ళికి తరలించుకపోయిందన్నమాట.

### దంపతులయ్యారు!


శ్రీమతి రామతత్త్వంనమేత రోశిరెడ్డి శ్రీ హామ్మిన మబ్రహ్మ బ్రహ్మానందుడు నరేంద్రబాబు, మాధవి (నిహాల్), ఎవరమ్మాయో పెళ్ళివ్రతలో ఎప్పుడది సవనాగరిక పద్ధతేమో, 8 తేది విజయవాడ ఏదింపేలంకె హోటల్లో ఒక్కటయ్యారు. ప్రహ్మణ్యంగారు 'దంపతులయ్యారు' అని ప్రకటించారు. అంతవరకే మేము ఆశ్చర్యపోయాం. అంతే

—కొంత 8 వ పేజీలో

నిప్పో స్పెషల్

నిప్పో స్పెషల్ ఎప్పుడూ సరిక్రొత్తగా 'టాప్ సీల్'తో నాణ్యతకి సంబంధించిన ISI చిహ్నంతో వస్తుంది. టాప్ సీల్ వున్న మొట్టమొదటి పేపర్‌క్లాట్ బ్యాటరీ నిప్పో స్పెషల్. ప్రపంచ ప్రసిద్ధిచెందిన నేషనల్ కంపెనీ (జపాన్) సాంకేతిక విధానంతో ఇది తయారుచేయబడింది. అత్యుత్తమంగా పనిచేస్తుంది. దీర్ఘకాలం మన్నుతుంది. టార్చ్‌లైట్లకి మరియు ట్రాన్సిస్టర్లకి అనువైన బ్యాటరీ నిప్పో స్పెషల్.



నిప్పో స్పెషల్

ప్రపంచ ప్రసిద్ధిచెందిన జపాన్‌లోని నేషనల్ కంపెనీ సాంకేతిక విధానంతో తయారుచేయబడింది.

GL-3439

# చవిటి నేలలను సస్యశ్యామలం చేసుకోవచ్చు!

చవిటిభూములయినప్పటికీ మంచి దిగుబడి వచ్చే పంటలు మామూలుగా పండించుకోవచ్చు. ప్రతి సంవత్సరం తప్పనిసరిగా చవిటిభూములో సైతం




వరి, గోధుమవంటి పైర్లు మామూలుగా సాగుచేసికోవచ్చు.

మొట్టమొదటగా మట్టిని పరీక్షచేయించాలి; దాన్నిబట్టి ఎంత జిప్సం కావలసింది తెలుస్తుంది. సాధారణంగా హెక్టారుకు (హెక్టారంటే సుమారు 2 1/2 ఎకరాలు) 7 1/2 నుండి 12 1/2 టన్నులవరకు జిప్సం అవసరమవుతుంది. జిప్సమును మెత్తగా చేసి పొడి చేయాలి.

అయితే చవిటిభూమిని బాగుచేయడానికి మంచినీరు అవసరం. ఎక్కువ పాయింట్లు నీరైతే అనుకూలం. ఎందువల్లనంటే నీటిని క్రమబద్ధం చేసుకోవడానికి ఆనీరు అనుకూలంగా వుంటుంది. ఇంకొక ముఖ్యమైనవిషయం, సాధారణంగా చవిటిపొలాలు పల్లంగావుంటే, మెట్టగా వుండే భూముల నీటితో ఎప్పుడూ నిండి పోతూ వుంటాయి. అందువల్ల బయట నీరు రాకుండా పొలంచుట్టూ రెండడుగుల ఎత్తున గట్టు వేయాలి; అది ముఖ్యం. భూమిని సార్వమైనంత చదరంగావుండేటట్లు చదరపెట్టండి. దానివల్ల నీరు, రసా

—కొరవ 11 వ పేజీలో



చవిటి పర్రను సారవంతమైన నేలగా తయారుచేస్తున్న చిత్రం

# మొలగొలుకు నారు మడులను 1250 ఎకరాలకు పరిమిత పరుస్తారట!

అయ్యా! ఉంగ్రో వైరస్ తెగులుతో యుద్ధంచేయడానికి మన వ్యవసాయశాఖ ఇప్పటికి సంసిద్ధమైంది. ఈ తెగులును గూర్చి వివిధ శాస్త్రజ్ఞలు ల్యాబ్‌లు చేసిన పిహెచ్‌డిలు, వ్యవసాయశాస్త్రజ్ఞుల సమావేశ చక్రం నడిచింది. అందరూ వెలిబుచ్చిన అభిప్రాయాలన్నిటిని క్రోడీకరించి కరపత్రాలు వేయబోతున్నారట; ఆకాశవాణిచేత ప్రకటించబోతున్నారట. అన్ని కార్యకలాపాలు అయిపోయాక అసలు సంగతి చూద్దామనే: పొలాలకు పోవడం, రైతులను కలుసుకోవడం, వారి సమస్యలు వినడం ....ఇటువంటివేమీ వుండవన్న మాట.


ఇదిగాక కొత్తగావచ్చిన డిప్యూటీ డైరెక్టరు శ్రీ వాసుదేవరెడ్డి ఒక మంచి పనిచేశారు. రైతులకు సమితులద్వారా సగం సబ్సిడీరేటుకు ప్యూరడాన్ గుళికలు పంపకంచేయడానికి విధులు

## సబ్సిడీ రేటుకు గుళికలిస్తారట

మంజూరు చేయించుకొనివచ్చారు. ఈ సబ్సిడీ మొలగొలుకు నారుమడులకే పరిమితమట. వరి ప్రధానంగా సాగయ్యే సమితులకుమాత్రం పంపకంచేస్తారట; అతిరంగా ఒక్కొసమితికి రెండువన్నులకుపైగా గుళికలు సరఫరా కావచ్చు. వ్యవసాయశాఖవారి పథకం ప్రకారం మొలగొలుకు నారుమళ్ళను 1250 ఎకరాలకే పరిమితం చేయాలనేది వారి ఆలోచన. ఒక ఎకరాలోని నారుతో ఎన్ని ఎకరాలు సాగుచేయవచ్చు? నారు బాగ వచ్చితే ఎకరాలోవినారు 15-20 ఎకరాలకువస్తుందా? 20 ఎకరాలకు వస్తుందనుకున్నా ఈసంవత్సరం మొలగొలుకు సాగును 25000 ఎకరాలకు పరిమితంచేస్తారా? అది ఆచరణ సాధ్యమా? ఏ నాలుగులక్షల ఎకరాలలో సాగయ్యే మొలగొలుకును 25 వేల ఎకరాలకు పరిమితం చేయాలనుకోవడం సరైన ఆలోచనా? ఐ. ఆర్. 20 వేసుకోవడానికి జిల్లావ్యాప్తంగా ఎన్ని ఎకరాలకు అవకాశముంటుంది? తెగులుగావిగిగులు కాని ఐ. ఆర్. 20 వేసుకోడానికి అవకాశం లేనివారు మొలగొలుకు సాగును మానుకోగలరా? మొలగొలుకు సాగును పరిమితపరచడంకాదు చేయవలసింది

—కొరవ 11వ పేజీలో




# ఈ క్రిందిఫోటో ఎక్కడిదో చెప్పుకోండి చూద్దాం!

—అంటూ మీకొక చిక్కు ప్రశ్న వేసి, సమాధానంకోసం ఫలానా తేదీ లివ్వండి అనో; లేదా "సరైనసమాధానం పంపినవారికి ఫలానా బహుమతి యివ్వబడును, ఈ విషయములో తుదినిర్ణయము సంపాదకునిదే; ఉత్తరప్రత్యుత్తరాలు జరుపబడవు" అనో ప్రకటించి మిమ్మల్ని మహా సస్పెన్సులో ముంచెత్తటందుకు మన్నించండి. ఎందుచేతనయ్యాంటే, ఈ కింది నదరుఫోటో మా దంతేమాని, మా వీధిదంతేమావీధిది; మా పందుదంతే మా పందుదంటూ ప్రతి సింహపురీయుడు సరైన దాఖలాలతో మా మీద దాడి చేస్తాడని మాకు తెలుసు.

అయ్యా! అయ్యది నెల్లూరు నగరంలో ప్రతివీధికీ, ప్రతి సందుకీ, ప్రతి పేటకీ, ప్రతి బాటకీ సంబంధించిన ఫోటోలాటము, ఇందుగలరందులేదను సందేహము వలదు., ఎందెందు వెదకిజూచిన అందందేగలదు. వీధిమొగలాల చెత్తకుప్ప, ఎంతకాలమైందో దీన్ని కదిలించి ఘనత వహించిన మునిసిపాలిటీవారు!

ఇందాలో గుర్తించి చూడాల్సిన విషయమేమిటంటే, ఈ చెత్తకుప్ప ఎక్కడుందో చూశారా? ఘనత వహించిన నెల్లూరు మునిసిపాలిటీవారి మంచినీటి కొళాయి పక్కన, ఆ నీరు మనంతాగాలి, తాగి ఏ నర్సింగుహోమ్లో, ఏ వాంతులూ విరేచనాలో. మరే వ్యాధులోవచ్చి మంచాన పడితే మునిసిపాలిటీవారు బాధ్యులుకాదు, అదీ సంగతి.

ఇందుకూ ఈ దృశ్యం ఎక్కడిదంటారా— మీ వీధిలోనిదేనండీ.

## ఈ కాలవ ఇంతేనా— మా గతి ఇంతేనా?

—అని వాపోతున్నారు సంతపేట ప్రాంతానికి చెందిన రామచంద్రపురం, రాయప్పపాలెం, కృష్ణనగర్‌వాసులు. తియ్యాలకాలవ నీళ్ళను దారం తియ్యాలలో ఉంటాను. కాలువనిండుకూ చెత్త

## ఇదీ సింహపురి

చెదారం, దాంతో కాలువఎప్పుడూ పొంగిపొరలుతుంటుంది. ఇక ఈగలు దోమల సంగతి వేరే చెప్పాలా? అని కలుషిత వాతావరణమన్నది లేకుండా ఉండటం పరివర్తమానమవుతున్నారట. రాత్రిళ్లు కంటిమీద కునుకు ఉండటం లేదంటున్నారా పాలకులు. పైగా భరించరాని వాసన, ఎక్కడబట్టినా చెత్తకుప్పలు, పెంటకుప్పలు. "నరకమంటే ఎక్కడో లేదండీ ఇదిగో ఇదే ప్రత్యక్షనరకం" అంటున్నారు వాళ్ళు.

తియ్యాలకాలవమీద స్లాబ్ వేయిస్తే ఈపీడ విరగడవుతుంది. ఐతే వెయ్యించేవారెవరు? రామచంద్రనాయుడుగారు మునిసిపల్ కౌన్సిల్లో పెద్దగొంతుతో మాట్లాడారుగానీ. ఇట్లాంటి చిన్నచిన్న

—కొరవ 10 వ పేజీలో



# బంద్ బంద్‌గా పకడ్బందీగా జరిగింది!

బంద్ ప్రశాంతంగా జరగకపోతే వార్త; జరిగితే వార్త కాకుండా ఉన్నట్లో; బంద్ సంపూర్ణంగా జరగకపోతే వార్త, జరిగితే వార్త కాదు ఊరోళ్లల్లో; కావలి 21 తేది జరిగిన బంద్ వార్త కాదు.

## చెట్టుకింద ఐదురోజులు!

ఎవరో పాపం, రాజమంత్రి అట; కనుమూరుదగ్గర పకుటుంబంగా వచ్చారు, దర్గా దర్శనం తర్వాత, తిరిగి 17 తేది రాజమంత్రికి వెళ్లే గాడీకి, రాజమంత్రి ఎక్స్‌ప్రెస్ కోసం నెల్లూరు ఆర్. టి. సి. బస్‌స్టేషనుకు వచ్చారు.

అంతే; ఆనాటినుంచి బస్సులు రద్దుగావడంతో పాపం ఆకుటుంబం ఆర్. టి. సి. బస్టాండు ఆవరణలోనే చెట్టుకింద కాపురం పెట్టక తప్పలేదు. ఆ చెట్టుకిందనే వంటావార్పు, విశ్రాంతి- అన్నీ; పని పిల్లలుకూడా వున్నారు. ఐదురోజులట్లా అరణ్యవాసం గడిపి, 23 తేది బస్సులు బయల్దేరగా, రాజమంత్రి వెళ్ళారు.

ఇట్లాంటి ఇబ్బందులింకెన్నో!

ఐతే వార్త ఏమిటంటే, అల్లర్లకు, అవాంఛనీయ సంఘటనలకు, దౌర్జన్యాలకు అవకాశంవుండీ, అవలా దోరణిపోకుండా బంద్‌ను బంద్‌గానే జరపడం; బందంటే రాస్తారోకో, ఆఫీసులు ముట్టడించడం, ప్రభుత్వ వాహనాలు ధ్వంసంచేయడం మామూలే, అంత రకం జరిగినా కూడా అది 'ప్రశాంతబంద్'కిందనే లెక్కవేస్తూండే రోజుల్లో; మొన్న 18 తేదిన జరిగిన బంద్‌లో శివుకగంరెట్టడం, దైవమిషన్ల ధ్వంసం చేయడంవంటి సంఘటనలు జరిగాయి. 21 తేది బంద్ అదికూడా లేకుండా జరగడం విశేషం. అక్కడక్కడా వారెవర్లో దిష్టిబొమ్మలు తగలబెట్టారనుకొంటి, అందువల్ల నష్టంలేదు కదా!

బంద్ అని మైకులో చెప్పనక్కర లేదు; కాకితో కబురంపినాచాలు. అంగళ్ళు గిలగళ్ళు, హోటళ్ళు గిటళ్ళు వాటంతటవే బంద్ అయిపోతున్నాయి కదా! ఆఫీసులు కూడా మూతపడిపోతున్నాయి; కాలేజిలు, హైస్కూళ్ళు సరే, ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తుంటాయి.

మొత్తమ్మీద 21 తేది బంద్ విజయవంతమూ అయింది; ఏ దౌర్జన్యమూ లేకుండానూ జరిగింది. ఉదయం పెద్ద ఊరేగింపు చేశారు - ట్రంకురోడ్డుమీంచి వి. ఆర్. కాలేజి, మద్రాసు బస్టాండుమీదుగా, పెద్దబజారు, చిన్నబజారు, సంతపేట తిరిగి నేరుగా ఆత్మకూరు బస్టాండుకు చేరింది. ఇక బంద్‌లో ఎవరిది నాయకత్వం అంటారా- అందరికీ, బి జె పి, సి పి ఐ, సి పి ఎం, జనతా దళం సరే; తెలుగుదేశంపార్టీకి సంబంధించి పుట్టాబలరామిరెడ్డి, వై.టి.నాయుడు ముందు నిలిచారు. ముందురోజు సాయంకాలం పత్రికలవాళ్ళను యింటికిపిల్చి "నేను ఎన్ టి ఆర్‌తో ఉన్నాను, ఉంటాను, ఉండబోతాను" అనేవాళ్ళు. "బంద్ ప్రశాంతంగా ఉత్సాహవంతంగా జరగాల"ని ఆకాంక్షించి, దానికి తాను

—కొరవ 10 వ పేజీలో



బంద్‌లో పటిష్ఠ కాపలాలో నెల్లూరు ఆర్ టి సి బస్‌స్టేషన్ - పోలీసుల కాపలాలో రైల్వేస్టేషన్

# కావలి ఇళ్లస్థలాల పట్టాల్లో తేదుల గోల్మాల్ జరిగిందా?

కావలి వెంగళరావునగర్ సమీపంలోని ఉందూరుబీడులో తమకు పట్టా వున్న భూమిని ప్రభుత్వం అక్రమంగా బలహీనవర్గాలవారికి యిండ్లస్థలాలుగా యిస్తున్నారని కొంతమంది రైతులు ఫిర్యాదు చేస్తున్నారు. ఈ రైతులు 1968 లో దొడ్ల కోదండరామిరెడ్డిగారి వద్ద ఉందూరుబీడులో 34 ఎకరాలు కొన్నారట; రిజిస్టరుకూడా అయిందట. ఐతే పోయిన ఫిబ్రవరిలో అప్పటి తాసిల్దారు శ్రీ బాబూరావు అందులో కొంత భాగాన్ని బలహీనవర్గాలవారికి కేటాయించడానికి ప్రభుత్వానికి స్వాధీనం చేయాల్సిందిగా కోదండరామిరెడ్డికి నోటీసు యిచ్చారట. అందుకు కోదండరామిరెడ్డి తాను విక్రయించేసినభూమికాక, మిగతా 64 ఎకరాల్లో ప్రభుత్వం కోరినపొలాన్ని అక్వయిర్ చేయవచ్చునని; అప్పటికే కొనినవార్ని యిబ్బందిపెట్టవద్దని జవాబు యిచ్చారట. అప్పట్లోనే ఆ రైతులు హైకోర్టుకుపోయి స్టేతీసుకొచ్చారటకూడా!

ఇంతలో బాబూరావుగారు ఉదయగిరికి బదిలీ అయిపోయారు. తర్వాత ఆ పొలాన్ని జనవరి 31 తేదీన్నే - అంటే వెనకటి తేదీవేసి- బలహీనవర్గాల వారికి పట్టాలిచ్చినట్టు సృష్టించారని ఆ రైతులు ఆరోపిస్తున్నారు. కలెక్టరు ఈ విషయం కూలంకషంగా దర్యాప్తు జరిపితే, ఈ తేదుల కుమ్మక్కు బయటపడుతుందని వారు అంటున్నారు.

పాత తేదీ వేసి పట్టాలివ్వారా లేదా అన్నది అటుంచండి; అది విచారణలో గాని తేలదు. కానీ ఎవరికీ విక్రయించకుండా 64 ఎకరాలున్నాయి; కావలిస్తే అందులో తీసుకోండి అని కోదండరామరెడ్డిగారు చెప్తున్నారుకదా. అదికాదని, విక్రయమూ రిజిస్ట్రేషనూ అయిపోయిన పొలాన్నే అక్వయిర్ చేయాలనడంలో అంతరార్థమేమిటి? పైగా హైకోర్టుస్టేను కూడా కాతరుచేయక పోవడమేమిటి? ఏమైనా కలెక్టరమ్మ విచారణ జరిపించితేనే నిజానిజాలు బయటపడవు. న్యాయాన్యాయాలు తేలకపోవు.

### జిల్లా వార్తలు

## కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు కుమారి సుజాతారావుగారి కార్యక్రమం- 24 తేది మధ్యాహ్నం మీదట ఉదయగిరి, 25 తేది- ఉదయగిరి నుంచి వింజమూరు, తిరుమలపురం, 26, 27 తేదులు నెల్లూరు. 28 తేది కోవూరు, పాటివారిపేట, బుచ్చిపాలెం, సంగం, పొదలకూరు, 29 తేది సెలవు. 30 తేది ఆత్మకూరు- రేవూరు, అప్పారావుపాలెం, 31 తేది- గూడూరు,

—కొరవ 10 వ పేజీలో


## సబ్ ఎడిటరు కావాలి!

'జమీన్‌రైతు' వారపత్రికలో పనిచేయుటకు అర్హత అనుభవము కలిగిన జర్నలిస్టు వెంటనే కావలెను, బయటవున్నా నెల్లూరుజిల్లా వాడైనా, నెల్లూరుజిల్లా తెలిసినవాడైతే అనుకూలం. వివరాలకు : సంపాదకుడు, జమీన్‌రైతు, నెల్లూరు.

## WANTED

A MALE STENOGRAPHER WITH GOOD SPEED IN SHORTHAND. PERSONS WITHOUT ANY EXPERIENCE WILL BE PREFERRED.

APPLY TO BOX NO. 321
C/o. ZAMIN RYOT, NELLORE.

## షాపు అమ్మబడును

నెల్లూరు ట్రంకురోడ్డు సెంటరు టౌన్‌హాలు ఎదురుగా రికార్డింగ్ షాపు, నేషనల్ పానసోనిక్ డెక్, స్పీకర్లు-2 ఏంప్లిఫైయర్-1, సమాచు క్రొత్త సినిమా రికార్డులు 250 మరియు షోకేసులతోటి మొత్తంగా అమ్మబడును.

వివరములకు
పరిటాల వెంకటచలం
ఫోను: P P 3406

ఫోన్స్ : 4268-4878-4763

# ద్వారక రియల్ ఎస్టేట్

15/504 ఆర్.ఆర్. స్ట్రీట్ (పూర్ణా లాడ్జి ప్రక్కన) నెల్లూరు-1

## నెల్లూరులో ఇండ్లప్లాట్ల స్కీములో చేరండి

- స్కీము 62 నెలలు
- సభ్యుల సంఖ్య 360
- ప్రతి నెల 250 రూపాయలు చెల్లించవలెను
- ప్లాట్ల విస్తీర్ణము 33 1/3 అంకణములు
- ప్లాట్లు నెల్లూరు మునిసిపల్ పరిధిలో వేదాయపాలెం రైల్వేగేటుకు తూర్పునవున్నవి.
- 61 మంది స్కీములో విజేతలు అగుదురు.

ప్రథమ 'డ్రా' తే 9-9-1984 ది
సాయంత్రం 6-15 గంటకు జరుగును.

కొద్ది ప్లాట్లు మాత్రమే వున్నవి త్వరపడండి.

# పినాకిని తీరం

## ఏపీ ఏమి వ్రాతలు!

[illegible]

[illegible]

[illegible]

## "Free & Fair..."

[illegible] "... whatever verdict the legislators give in a free and fair atmosphere would be acceptable to him" (Hindu 24[illegible]) [illegible]

[illegible]

## ఇదీ ప్రజాస్వామ్యమే!

[illegible]

[illegible]

## నెల్లూరీయులు

(మొదటిపేజీ తరువాయి)

[illegible]

[illegible]

[illegible]

### జమీన్ రైతు చందా

సంవత్సరం చందా రు. 40-00

అర్ధ సంవత్సరం రు. 20-00

## In the Court of the Addl. Subordinate Judge, Chittoor

O E P No 10 of 1981 O S No 90 of 1972

Between :

P, Guruswamy Raju -DHr.

And

N. Chengaiah -JDr.

General Notice for the Sale of Immoveable Properties

It is hereby notified to the public that the undermentioned immoveable properties will be sold in public auction on 17-9-1984 within the premises of the above Court between 11 a m and 5 p m. The intending bidders may bid at the sale and deposit the sale as required under law.

Schedule of property to be sold in Court sale

Lands situated in Thatimakula palle village limits, Chittoor taluk, within, registration district of Chittoor and Sub-Registration Registration Dist. of Pakala within the following survey Nos. and extent.

| S. No- | Wet | Survey No. | Extent Ac. | Ameens value | Remarks |
|---|---|---|---|---|---|
| 1 | ,, | 512 | 0-26 | 2600/- | |
| 2 | ,, | 509 | 0.27 | 2700/- | |
| 3 | ,, | 514 | 0.39 | 3900/. | J. D's 1/6th |
| 4 | ,, | 518 | 0,29 | 2900/- | undivided |
| 5 | ,, | 510 | 0,57 | 5700/s | Share Joint |
| 6 | ,, | 513/4 | 0.22 | 2200/- | in items 1 |
| 7 | ,, | 513/6 | 0.05 | 500/- | to 13 extent |
| 8 | ,, | 513/7 | 0.10 | 1000/- | 0.46 cents |
| 9 | ,, | 513/11 | 0.06 | 600/- | Hectors |
| 10 | ,, | 513/12 | 0.10 | 1000/- | 0.186 |
| 11 | ,, | 513/13 | 0 25 | 2500/- | Ameens |
| 12 | ,, | 513/14 | 0,12 | 1200/- | value |
| 13 | ,, | 517/2 | 0.15 | 1500/- | Rs. 4600/. |
| 14 | ,, | 580 | 1.69 | 5100/- | In items 14 |
| 15 | ,, | 583/1 | 1.62 | 5000/- | to 22 J. D's- |
| 16 | ,, | 582 | 1.79 | 5500/- | undivided |
| 17 | ,, | 595 | 3.22 | 15600/- | Joint share |
| 18 | ,, | 596 | 6.14 | 18420/- | 1/18th |
| 19 | ,, | 583/213 | 5.67 | 17000/- | Ac. 1.59 |
| 20 | ,, | 583/2c1 | 3,50 | 10500/- | Hectors 0-636 |
| 21 | ,, | 519/1 | 1,98 | 6000/- | Ameens value |
| 22 | ,, | 578/43 | 3.00 | 9000/- | Rs. 14250/- |

D.H.Rs. Value for 1 to 22 8000-00

Encumbrance-Nill

I. MUNISWAMI NAIDU
Advocate for DHr.

## In the Court of the Principal Dist. Munsif, Adoni

E P No 180 of 83 O S No 514 of 80

Bondili Subbamma and another -Decree Holder

Bondili Sakuntala Bai -Judgement Debtor

Whereas the above named decree-holders have brought the Schedule mentioned property for sale for the realisation of suit costs in the above suite. The sale will be held in the court premesis on 24th day of September 1984 at 11 O' clock. The intended bidders can come and participate in the auction along with other bidders under the conditions of proclamation.

SCHEDULE

Property situated in the village of Bychigeri, Adoni Taluk in the registration district of Kurnool and the the Sub-registration district of Adoni.

S. No. Sur. No. Extent Taram Hectors Amin's Value. D H. V.

(1) 47out of (3-78) 1-89 Rs 2/- 0.76 Rs. 800/- Rs. 400/-

Boundaries- East: Land of Siva Singh. West: Remaining land of Hanumanthu. North: Land of Bazarappa South: Land of Channayya

(2) 173out of 3-50 Rs. 4/- 1.40 Rs. 1750/- Rs. 600/-

Boundaries: East: Land of Bajjana, West: Land of Laxmana Singh. North: B. C. Colony. South: Land of Paratha Reddy.

(3) 12A, (full) 2-65 Rs 3/- 1.06 Rs. 1250/- Rs. 400/-

-D. GOPALA RAO, Advocate for D. Hr.

# ఒక ఇంగ్లీషు నవలకు ఎన్ని తెలుగు కాపీలు?

ఒకేఒక ఇంగ్లీషునవలం ఎన్ని సినిమా అవతారాలెత్తగలదో తెలుసా?

ఏమో....మాకూ తెలియదు. అదే జీవితం-అంటే ఒక నాటకరంగమేనేమోననిపించింది. ఎరిక్ సెగల్ (Erich Segal) అనే ప్రసిద్ధ నవలాకారుడు రాసిన Man Woman and Child అనే నవల ఎన్ని సినీ అవతారాలెత్తిందో చూస్తే మన వాళ్ల కాపీ కౌశలంలో ఎంతసిద్ధహస్తులో అర్థమవుతుంది. హిందీలో 'మాసూమ్' అనే చిత్రానికి ఈ నవల మూలం అంటారు. ఈ విశేషం ఆచిత్రం చూసేదాకా: కాపీ కథ అంటే మూలంకాదు దానికిది కాపీకాపీ అని తేలింది.

ఆ ఇంగ్లీషు నవలలో కథ వస్తు మన తెలుగుసినిమా కథామూలక్కే వుంటుంది. నాలుగేళ్ళకిందట ఆ నవలచదివి తెలుగు దర్శకులెవరూ ఆ కథమీద చెయ్యివేసుకో లేదేమిటా అని ఆశ్చర్యపోయాను. ఒక నాగేశ్వరరావే వుంటాడు. అతనికి జయసుధ లాంటి భార్య. ఇద్దరుపిల్లలు వుంటారు. అతనొకసారి ఏదోపనిమీద ఏదో ప్రాంతానికెళ్ళి నెలరోజులు కాలేలు

మకాంవేస్తాడు. ఆ నెలరోజుల్లో భోగి వెంకటేశ ఒక రాధికలాంటి అమ్మాయి (సినిమాలో రాధికమ్మ) తో పరిచయం పెరిగి పెరిగి కలాపాలుకూడా జరుగు తాయి. తర్వాత ఇంటికితిరిగొచ్చి బుద్ధిగా పెళ్ళాంపిల్లలతో కాపురం చేసుకొంటుం టాడు. ఇట్లా కొంతకాలంగడిచిన తర్వాత ఒకరోజున ఎవరో టెలిఫోన్‌చేసి నీకు రాధికకు కలిగిన కుమారుడు ఈ సాయంకాలం నీదగ్గరకు వస్తున్నాడని చెప్తారు.

ఇక మొదలవుతుంది సంఘర్షణ-అంతరంగికంగాను, బహిరంగంగాను. ఆ పిల్లవాడంటే నాగేశ్వరరావుకు అభిమానం. జయసుధకు అనుమానం. ఇదీ డ్రామా. క్లైమాక్స్‌గా ఆ పిల్లవాడికి జ్వరంరావటం. హాస్పిటల్లో చేర్చటం డాక్టర్ తండ్రులమధ్య స్పర్ధలు. కన్నబిడ్డలు కూడా తండ్రిని ద్వేషించటం వగైరా సినిమాటిక్ ఎన్నోవేగాలు దాటుకొని కడపటి సన్నివేశంలో జయసుధ మనస్సు మార్చుకొని వాణ్ణి కౌగలించుకోవడంతో కథ కంచికి వెళుతుంది. ఈ డ్రామా యణంలో పితకంవేటగా జయసుధ

—కొరవ 11 వ పేజీలో

ఇది సమీక్ష కాదు

# నిరుద్యోగ సమస్యను హేళనచేసిన 'ఛాలెంజ్'

ఇది సమీక్షకాదు. ఇందులో నేను చెప్పదలచుకొన్నది హీరో చిరంజీవి సాంగురించి, హీరోయిన్ అందచందాల గురించీకాదు. సంగీతం వీనులవిందు చేసిందా, లేదా? దృశ్యాలు కన్నుల పండువుగా వున్నాయా లేదా? అనీకాదు.

అసలు మన సినిమాలు ఇంత అస్తావ్యస్తంగా, హాస్యాస్పదంగా, అకశేరుకాలుగా (అంటే వెన్నెముకలేనివాటికి ఇది సైన్సుపదం. ఇంగ్లీషుకో ఇన్వెర్టిబ్రేట్స్ అంటారు) పసిపిల్లలు సైతం నవ్వుకునేవిధంగా ఎందుకుంటున్నాయో పరిశీలించడానికి "ఛాలెంజ్" అనే ఈ ఒక్కసినిమా చాలు.

యండమూరి వీరేంద్రనాథ్ అనబడే ఒక రచయిత, ఈ ఆంధ్రభూమిని ఏలం చేత్తో ఏలేస్తున్న 'అదర్శ' ప్రాయమైన నవలారచయిత, మహోత్కృష్టంగా సృష్టించిన "డబ్బుడబ్బు" అనే నవలాభాగాన్ని తెలుగు తెరకు అనుసరిం(ధిం)చిన తెలుగుసినిమా ఛాలెంజ్.

ఇందులో ప్రేక్షకులకు 'మహత్తర సందేశం'యిచ్చే ఒకే ఒక్క అంశం వుంది. అదే ఆ మొదటి అంతంవరకూ చిత్రాన్ని నడిపిస్తుంది- నడిపిస్తుందనడం కంటే ఈడ్చుకుపోతుందనడం సమంజసం. సదరు అంశం ఏమిటంటే నిరుద్యోగులు డబ్బుసంపాదించడం ఎంత సులువో పాపం అరటిపండు వొలిచి చేతిలో పెట్టినట్టు చెబుతాడు రచయిత.

నెత్తిన రూపాయిపెడితే ఎర్రగానీ చెయ్యని ఒక నిరుద్యోగి ఒక కోటీశ్వరుడితో పందెంవేసి, ఛాలెంజ్‌చేసి ఆరు

భారతి

నెలల్లో యాభైలక్షలు సంపాదిస్తాడు. ఇదీ కథ.

నిరుద్యోగం అనేది ఈనాటి యువతరానికి వెన్నులదరింపజేసే పెనుభూతం. సమాజాన్ని పిప్పిచేసే, నిర్వీర్యం చేసే భయంకరసమస్య, భవిష్యత్తును అంధకారబంధురంచేసి, ఆత్మహత్యలకు సైతం పురిగొల్పే సమస్య. దీంతో మహా దారుణంగా చెడుగుడు ఆడుకోవడం.

—కొరవ 11 వ పేజీలో

# మార్చాల్సింది చట్టాలా, సమాజాన్నా?

"మార్చండి మన చట్టాలు"

*

చిత్రసమీక్ష

గిద్దలూరు గోపాలరావు

ఇందులో చెప్పుకునేందుకు కథంటూ ఏమీలేదు. సామాన్యుల జీవితాన్ని ముక్కచెక్కలుచేసేటటువంటి వ్యసనాలు- త్రాగుడు, పేకాట, లాటరీటిక్కెట్లు, గుర్రపు పందాలు వున్నాయి. అవి చట్టానుకూలా కరిగించి సమాజంలో పాతుకుపోయిన నిక్కచ్చిగా విశదీకరించాం. ఇప్పుడు కథను దర్శకుడు ఆయన కెమెరా సహాయారాయంచ ఈ వ్యసనాలను పాతిపెట్టేసారా అంటూ "మార్చండి మనచట్టాలు" అని నామ కరణం చేశారు.

తనకు కావలసినంతవరకు కత్తిరించు కున్న ఈ వ్యసనాలముక్కలనుసముక్క లాముక్క పీకి పిచిపిచిగా చూపటంలో లక్ష్యసిద్ధినలుదిక్కులపాలైంది. ఏరకాని కారకం సైజులువారిగా అమ్మే కట్‌పీసెస్ షాపులావుంది చిత్రం.

జగదీశ్వరి (శారద) అనే న్యాయ వాదిని ఎంతో సేవకురాలుగా చూపుతాడు దర్శకుడు. కాని, ఆమె సేవలో, ఆమె ప్రమేయంతో త్రాగుడు వదిలించినవాడూ లేడు; పేకాట విరమించినవాడూ లేడు, లాటరీటిక్కెట్లు కొనటం మానినవాడూ లేడు, తన స్వంతకుమారుడు గుర్రపు పందాలకుస్వస్తిచెప్పించిలేదు. వ్యసనాల్లో మునిగి తేలుతున్న వ్యక్తులు వాటి మూలంగా తమకు సంభవించిన అనర్థాల వల్ల బుద్ధితెచ్చుకున్నారు. అంతే.

తన కళ్ళముందుతిరిగే తనకుమారుణ్ణి మరమ్మత్తు చేయలేకపోయింది జగదీశ్వరి. ఈమెకుమారరత్నం గుర్రపు పందాలకు హాజరవుతున్నాడన్న విషయం చిత్రం చివరివరకు జగదీశ్వరికి తెలుసా, తెలియదా అన్న విషయాన్ని ప్రేక్షకులకు తెలిసీ తెలియనట్టు కప్పిపెట్టాడు దర్శకుడు. కాని ఆమె కుమారుడు చేసిన అప్పు తీర్చమని శేట్, జగదీశ్వరిని అడిగినప్పుడు "ఈ డబ్బంతా గుర్రపు పందాలతో తగలేశావా"-అని జగదీశ్వరి కుమారుణ్ణి అడుగుతుంది. అంటే తనకొడుకు గుర్రపు పందాలకు వెళ్ళేదిఆమెకు మొదటినుంచి తెలుసన్న మాట. అలా తెలిసికూడా కనీసం ఒక్కసారైనా అతన్ని వారించలేకపోవటం ఆపాత్ర ధ్యేయాన్నే దెబ్బతీసింది. కుమారుడు ఎదురుతిరిగి తన వ్యసనాన్ని సమర్థించుకున్నపుడు జగదీశ్వరి చప్పబడిపోయి తన దైన్యాన్ని భర్త ఫోటోకు విన్నవించుకుంటున్నది. జగదీశ్వరి పాత్ర ఇటు ఇటాగింపలేక అటు తెగ్గొట్టలేక అభాసుపాలైంది. ఈ పాత్ర పునాదిపటంగా సాధించిందేమనగా చిత్రం చివరన "మన చట్టాలు మార్చండి"-అని కోర్టులో పెద్దగా అరచి సొమ్మసిల్లి పోవడమొక్కటే.

కోర్టులో కొంతసేపు జగదీశ్వరిచేత, సమాజంమారాలని, వ్యక్తులమనస్తత్వాలు మారాలని అనిపిస్తాడు దర్శకుడు. మరి కొంతసేపు "మనచట్టాలు మార్చండి" అని కేకలు వేయిస్తాడు. మనసులు మారి

—కొరవ 11 వ పేజీలో


నెరోలాక్ వాడండి-
ఆనందాన్ని పొందండి
(రంగుమనజీవితంలో ఒక సమగ్రమయిన భాగం)

శ్రీ వెంకటరమణా పెయింట్స్ స్టోర్సు

PHILIPS

All Types of
RADIO'S -
STEREO'S -
TWO-IN-ONES
Readily Available-
**






CONTACT : Authorised Main Dealer:
REDDY & REDDY
Trunk Road, Nellore
Ph : off 3666 -
res: 5001

నిర్మల స్టూడియో
2. పార్థసారథిపురం ఎక్స్‌టెన్షన్, నార్తు ఉస్మాన్‌రోడ్డు
టి. నగర్ (ఫోన్: 440756) మద్రాసు_600 017
పెండ్లిండ్లకు - శుభకార్యాలకు
వీడియో ఫిలిం తీయబడును
నెల్లూరులో సంప్రదించవలసిన చిరునామా :
రాధా స్టూడియో
రాధా థియేటర్ ఎదురుగా -- నెల్లూరు

విద్యుత్ వినియోగదారుల
నమ్మకమైన మన్నికగల
పవర్-కెపాసిటర్

# హైదరాబాదు లేఖ

(మొదటిపేజీ తరువాయి)

వచ్చిపెట్టడంలేదని ఆ నేత ప్రతోదారు మా వద్ద చెప్పారు. సంపూర్ణమైన నిజం ఉన్నట్లు కూడా తెలుస్తున్నది.

టీవీలోను, రేడియో తెలుగు శివసన్మానం కు అభిమానం ఎన్. టి. ఆర్. స్వర్గం వచ్చిందని వంచిపెట్టే మనకి సదుపాయ కూడా విషాలు చేస్తున్నట్లు తెలుస్తున్నాయి. కొన్ని ప్రతికూల పరిస్థితులున్నందువల్ల భాస్కరరావు ప్రభుత్వంపై రాజకీయ పరిశీలకులు అనుమానాలు వ్యక్తంచేస్తున్నారు.

అది రాజకీయంగా తిరిగి మొదలైపోయింది. మొన్న 19 తేది విజయవాడలో జరిగిన అఖిలపక్ష సభకు హాజరైన జాతీయ ప్రతిపక్ష నాయకుల ముఖాల్లో ఆనందోత్సాహాలు కనిపించాయి. ఈ దెబ్బతో ఇందిరాగాంధీ పతనం తప్పదనే ధీమా వారి మాటల్లో వ్యక్తమయింది.

అంతవరకు భాస్కరరావు విందొక్క కున్నాడనే, లేనిపరిస్థితిలో అయినను రాజీనామా చేయమనికోరి గవర్నర్ శ్రీ రామ్‌లాల్‌ను ఎదిరించిన రాష్ట్రంలో రాష్ట్రపతిపాలనను విధిస్తేనన్న కాంగ్రెసేతర ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారాన్ని శ్రీమతి గాంధీ కొంతవరకైనా ఎదుర్కోగలరనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఎన్. టి. ఆర్. తన తప్పుల కారణంగా తనంతటతానే పతనమయ్యే పరిస్థితులు ఏర్పడిన ప్రస్తుతతరుణంలో భాస్కరరావు తిరుగుబాటుచేసి ఆయనను పదవీచ్యుతుడిని చేసి ప్రజాస్వామ్య హంతకుడిగా చరిత్రకెక్కాడని, ఎన్.టి.ఆర్. విధానాలను వ్యతిరేకించేవారు సైతం ఇప్పుడు భావిస్తున్నారు. ఏది ఏమైనప్పటికి ఎన్. టి. ఆర్. తిరిగి పదవికివచ్చే అవకాశం కల్గించే అటువంటి పరిస్థితి తెచ్చేకన్నా రాష్ట్రపతిపాలనే శ్రీమతి గాంధీ విధిస్తుందని రాజకీయవర్గాలవారు భావిస్తున్నారు.

## రామ్‌లాల్ రాజీనామా చేస్తాడట

గవర్నర్ శ్రీ రామ్‌లాల్ రాజీనామా చేయబోతున్నారట. 24 తేది మధ్యాహ్నం రాజ్‌భవన్‌నుంచి వెలువడిన ఒక పత్రికాప్రకటనలో గవర్నరు ఈ విషయం తెలియచేశారు. భాస్కరరావు మెజారిటీ చూపించడానికి, ఎన్. టి. ఆర్. మంత్రివర్గాన్ని రాజీనామా చేయమని కోరినానని, అది వివాదాస్పదం కావడం తనకు బాధకల్గించింది కాబట్టి రాజీనామా చేయదలచానని ఆయన ప్రకటించారు.

ఏమైనా రామ్‌లాల్ రాజీనామా కేంద్ర ప్రభుత్వానికి కొత్త తలనొప్పి వచ్చేదిగానే ఉంది.

భాస్కరరావు ముఖ్యమంత్రి పదవిలోకి రావడం కాంగ్రెస్(ఐ) కుట్రవల్లనే అని తెలుస్తున్నప్పటికీ ఎన్.టి.ఆర్.కు కాంగ్రెసేతర ప్రతిపక్షాలు బాగా లాభిస్తున్నాయి. ఎన్. టి. ఆర్. సమస్యను జాతీయసమస్యగాచేసి ఇందిరాగాంధీని పార్లమెంటు ఎన్నికలలో కూలదోయడానికి ప్రతిపక్షాలవారు సిద్ధం చేసుకుంటున్నారు. ఎన్. టి. ఆర్. పదవీచ్యుతికి వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమం కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే, కాశ్మీరు మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ అబ్దుల్లా ప్రభృతు

## మేము-మీరు

(3వ పేజీ తరువాయి)

నా కోరిక.

'బీడీ ఆత్మకథ'ను ప్రచురించినందుకు మిమ్మల్ని అభినందిస్తూ, దీనితోనైనా బీడీకార్మికులు చైతన్యవంతులై కర్తవ్యోన్ముఖులు కాగలరని ఆశిస్తున్నాను.

నెల్లూరు —వి. అనంతరామయ్య

### ఎవరో వస్తారని ఏదో చేస్తారని...

ఈ దేశంలో ప్రయివేటురంగంలో కార్మికులెంత నికృష్టంగా జీవిస్తున్నారో తెలుసుకోడానికి "బీడీ ఆత్మకథ" ఒక ఉదాహరణ. పబ్లిక్ రంగంలో బొగ్గుకార్మికుల, ప్రయివేట్ రంగంలో బీడీ కార్మికుల లాగా భయంకరమైన దోపిడీకి లోనవుతున్న కార్మికులు లేరు. యజమానులే కాదు; కార్మిక నాయకులు కూడా వీళ్ళని దోచుకుంటున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనాలు కూడా వారు పొందలేకపోతున్నారంటే, పరిస్థితి ఎంత దయనీయంగావుందో అర్థమవుతుంది.

'ఎవరో వస్తారని ఏదో చేస్తారని' ఎదురుచూస్తూవుంటే ఈ కార్మికులకు నిరాశే మిగులుతుంది. వాళ్లు తమ పరిస్థితుల్ని మెరుగుపర్చుకోగల్గాలి. వాళ్ళలో ముందు చైతన్యం రావాలి; నాయకత్వం రావాలి. అప్పుడే ఈ బీడీకార్మికులు దోపిడీనుంచి, దుర్భర పరిస్థితులనుంచి బయటపడగలరు.

"ఆ పనివాళ్ళకు పసితనంలేదు. వాళ్ల పుట్టుకలో కార్మికులు"- దారుణమైన పరిస్థితి ఇది. ఆరోగ్యంగాఎదిగి ఈదేశ బాధ్యతను మోయాల్సిన పసివాళ్ల పసితనంలోనే పనివాళ్ళవుతున్నారంటే, వాళ్ల జీవితాలకు కూడా భద్రత ఎక్కడుంది? ఎవరువహిస్తారు వాళ్ళబాధ్యత?

నెల్లూరు —టి. రామమోహన రెడ్డి

### పోలిక 'కార్తీకదీపం' కాదు!

'ఇల్లాలు-ప్రియురాలు' చిత్రాన్ని సమీక్షిస్తూ జంధ్యాలభారతిగారు (ఆగస్టు 10 తేది) అందులో 'కార్తీకదీపం' పోలికలున్నాయన్నారు, అది సరికాదు. వాస్తవానికి ఆచిత్రం ఇటీవల విడుదలై అనేకప్రశంసలందుకొన్న హిందీ 'మాసూమ్' కు 'కాపీరైటు' లేకుండా చేసిన కాపీ.

ఐతే 'మాసూమ్' కూడా ఎరిక్ సెగల్ నవల 'Man, Woman and Child' కు అనుకరణ అనుకోండి. ఏమైనా 'మాసూమ్' హక్కులుకొని తెలుగులో తీసివుంటే బాగుండేది.

నెల్లూరు —కృష్ణచైతన్య

## జనవాణి

(8వ పేజీ తరువాయి)

దైతే ప్రజలు కోరకనే రాజీనామా చేయడం వారికి మర్యాదగావుండేది. ఇప్పుడు అట్లాగే(న) పార్లమెంటు సభ్యులకు ఉమ్మడిగా ఒక్క నమస్కారం చేయడంతప్ప, మనం చేయగలిగేదేముంది?

నెల్లూరు —టి. వనమాలి.

SUGUNA
అత్యుత్తమమైన మోటార్లు
సుగుణా
మన్నికగల పంపుసెట్లు,
సుగుణా
Phone: 5189 Res 5152
M/s మూర్తి ఇంజనీరింగ్ కం.
మలేవారు పేటరోడ్డు, నెల్లూరు-1.

రాజేశ్వరి స్టీల్స్
హోల్‌సేల్ ఇనుపవ్యాపారము
డీలర్స్: రాశి సిమెంటు
శిరామహల్ ప్రక్కన
నెల్లూరు - 524 003
ఫోన్: Off 3732-5727
మావద్ద బార్‌స్టీల్స్, ఆంగ్లేరులు, రౌండ్స్, సిమెంటు హోల్‌సేల్‌గా తక్కువైన ధరలకు లభించును
వెంటనే సంప్రదించండి.



NEW
PHILIPS REFRIGERATORS
NOW AVAILABLE WITH
NELLORE Dt. DEALER
REDDY & REDDY
TRUNK ROAD, NELLORE Phones Off: 3666 Res: 5001

## ఉత్తరక్రియలు

మా తల్లిగారైన

దువ్వూరు భూదేవమ్మగారు

19-8-84 తేది ఆదివారము స్వర్గస్తురాలైనది.

వారి పెద్దకర్మ

1-9-84 తేది శనివారం రామన్నపాలెంలో జరుగును.

కావున తెలియజేయడమైనది.

ఇట్లు

దువ్వూరు గోపాలకృష్ణారెడ్డి దువ్వూరు శ్రీనివాసులురెడ్డి

దువ్వూరు వెంకట్రామరెడ్డి దువ్వూరు రాధాకృష్ణారెడ్డి

నెల్లూరు పట్టణ సమీపంలో 500 గృహముల నిర్మాణ పథకము



మీకేమాత్రం శ్రమలేకుండా
టౌనుకు దక్షిణంగా ట్రంకురోడ్డుకు ప్రక్కన
అందులో మీకు నచ్చేరీతిలో
మీరు ఎన్నుకొనేందుకు
'3' రకాల డిజైన్లతో అత్యాధునికంగా
మంచినీరు, కరెంటు, డ్రైనేజి వసతులతో
ఎంతో అనుభవమున్న ఇంజనీర్ల పర్యవేక్షణతో
500 గృహముల నిర్మాణం
త్వరలో చేపట్టబడనున్నది.
Please Contact :
Sri Pavan Constructions
Housing Complex
(Opp: Andhra Bank) First. Floor Trunk Road-Nellore.

EDITED, PRINTED & PUBLISHED BY N. SREE RAMAMURTHY AT THE ZAMIN RYOT PRESS, THIPPARAJUVARI STREET, NELLORE (A. P.)